మత్స్యగెడ్డలో గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మర గాలింపు

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండల పరిధిలో గల దారెల పంచాయితీ చెందిన పెద్దపేట గ్రామ సమీపంలో గల మత్స్యగెడ్డలో నాటు పడవ మునిగి గల్లంతైన వ్యక్తి మృతదేహం ఇంకా లభ్యం కాలేదు. ఈనెల 17న గురువారం పెదబయలు మండలం సీతగుంట పంచాయితీ పరిధిలోని రోగులపేట గ్రామానికి చెందిన కొర్రా వేణుగోపాలస్వామి(25) అను గిరిజనుడు నాటుపడవ మునిగి గల్లంతైన విషయం పాతకులకు విదితమే. ముంచింగిపుట్టు ఎస్ఐ రవీంద్ర, తహశీల్దార్ నర్సమ్మ ఆద్వార్యంలో గురువారం అధికారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతదేహం లభ్యం కాలేదు. దీంతో శుక్రవారం జి.మాడుగుల సీఐ సిహెచ్ వెంకటరావు, ముంచింగిపుట్టు, పెదబయలు తహశీల్దార్లు నర్సమ్మ, రంగరావుల ఆధ్వర్యంలో 16 మంది ఎస్ఆర్ఎఫ్ బృందాలు రెండవ రోజు కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఉదయం నుంచి సాయంత్రం చీకటి పడేంతవరకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిరా ప్రయోజనం లేకుండా పోయిందని, తిరిగి శనివారం ఉదయం గాలింపు చర్యలు తీవ్రంగా చేపడతామని సిఐ వెంకటరావు తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో ముంచింగిపుట్టు, పెదబయలు ఎస్ఐలు కె.రవీంద్ర, కె.రమణ, దారెల సర్పంచ్ పి.పాండురంగస్వామి. సీతగుంట సర్పంచ్ మాదవరావు. ముంచింగిపుట్టు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు పద్మరావుల తో పాటు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్‌లో వైన్ షాప్

తొలగించాలంటూ పీఓ ఆదేశం

విశాలాంధ్ర-అరకులోయ : అరకులోయ ఐటీడీఏ మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన వైన్ షాపును వెంటనే తొలగించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఎక్సైజ్ అధికారులను శుక్రవారం ఆదేశించారు. షాప్ నంబర్ 21లో ఏర్పాటు చేస్తున్న వైన్ షాపును వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో బినామీలు వైన్ షాపులను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైన్ షాపును ఖాళీ చేయించి వెంటనే నివేదిక సమర్పించాలని చెప్పారు.

కాఫీ పండ్లు సేకరణ ధరలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-జీకే వీధి : మొండిగెడ్డ పంచాయతీ గుడివాడ గ్రామంలో హార్టికల్చర్ అధికారి. కె రమణ కుమారి, లైసెన్ వర్కొర్స్ ,జీసీసీ సేల్స్ మన్ గబులంగి హరిబాబు, రాళ్లగడ్డ బి.రమణ అధర్వర్యంలో కాఫీ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. రైతులకు క్వాలిటీ అపెక్స్ కమిటి కాఫీ రేట్స్ అరేబికా పార్చ్‌మెంట్ 285, చెర్రీ 150 రాబస్ట్ చెర్రీ 80 రూపాయలు చొప్పున రైతులకు ధరల పట్టిక వివరించారు. అలాగే అరకు కాఫీ గుమగుమలు రైతులకు వివరించారు. రైతుల కాఫీ పండ్లు సేకరణ భవిష్యత్‌లో కాఫీ రైతులకు కాఫీ మంచి ఆదాయమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొన్నారు.

ఎలుగు దాడి క్షతగాత్రులను కేజీహెచ్‌లో పరామర్శించిన అరకు ఎమ్మెల్యే రేగం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: మండలంలోని గుంట గన్నెల పంచాయతీ పరిధిలోనున్న పిత్తాగూడా గ్రామానికి చెందిన కిలో లక్ష్మి, కిలో.పరుశురాం అనే గిరిజనులు గ్రామ సమీపంలోని కాఫీ తోటలో వెళ్లే తరుణంలో రెండు ఎలుగుబంటిలు హఠాత్తుగా దాడి చేయడంతో తీవ్ర గాయాలైన క్షతగాత్రులను విశాఖ నగరం కే జి హెచ్ కు తరలించారు. విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే రేగం. మత్స్య లింగం కేజీహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శించారు. కేజీహెచ్ వైద్య సిబ్బందితో మాట్లాడి ఎ లుగు దాడికి గురి అయిన గిరిజనుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎలుగు దాడికి గురైన గిరిజనులకు ఎటువంటి ప్రాణహాని లేరని త్వరలో పూర్తి ఆరోగ్యంతో కోరుకుంటారని వైద్యులు ఎమ్మెల్యేకు చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకోలే విధంగా చూడాలని వైద్య సిబ్బందిని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెంట్ డాక్టర్ పి.శివానంద, వైద్యులు ఎస్.అమ్మాజీ, వెంకటరావు, శాలిని, లక్ష్మణరావు, నాగేంద్రబాబు, నిఖిల్ మహ దూర్, ట్రైబల్ సెల్ ఎం ఓ డాక్టర్ ఏ సంపత్, వై రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుమ్మకోట పంచాయతీ సమస్యలపై పిఓకి వినతి

విశాలాంధ్ర-అనంతగిరి : మండల పరిధిలో గల గుమ్మకోట పంచాయతీలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ కు వినతి పత్రం ఇచ్చినట్లు గుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు తెలిపారు. ముఖ్యంగా గుమ్మకోట వెళ్లేందుకు భీమవరం వద్ద ఎప్పటినుంచో నిలిచిపోయిన బ్రిడ్జి పూర్తి చేయాలని, సంకుపర్తి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని, గాలిపాడు, బురదగెడ్డ, గ్రామాల రహదారి నిర్మాణానికి అటవీశాఖ అభ్యంతరం వల్ల నిలిచిపోయిందని, లోగుమ్మకోట, గాలిపాడు, బురదగెడ్డ గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా గాలిపాడు గ్రామానికి తక్షణం విద్యుత్ సౌకర్యం కల్పించాలని అనే అంశాలపై పిఓకి వినతిపత్రం అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సమస్యలపై రెండు మూడు నెలల్లో అన్ని అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చినట్లు త్వరలో గుమ్మ కోట పంచాయతీ ని సందర్శిస్తానని పిఓ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ అప్పారావు తెలిపారు.

కలెక్టర్, పిఓ దృష్టికి చిన్నజడుమూరు గ్రామ సమస్యలు

విశాలాంధ్ర-జీకే విధి : గూడెం కొత్తవీది మండలం సంకాడ పంచాయతీ పరిధిలో గల చిన్నజడుమూరు గ్రామ సమస్యలపై కలెక్టర్, పిఓలకు వినతిపత్రం సమర్పించటం జరిగిందిని చిన్న జన్మరు గ్రామస్తులు, కూటమి నాయకులు అన్నారు. గత 10 సంవత్సరాలుగా మా గ్రామంలో పంచాయితీ నిధులను ఎటువంటి పనులు చేపట్టలేదని ,ఈ విషయమై గ్రామసభలో ప్రస్థావించగా తదుపరి వచ్చే నిధుల నుండి కేటాయిస్తామన్నారని ఆర్‌టిఇ ద్వారా సమాచారం కోరగా అర్ధం కాని చేతివ్రాతలతో ఇచ్చారని 14వ, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కాని మాగ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినట్టు అందులో లేవని స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ మాగ్రామంలో ఒక స్కూల్ , అంగన్వాడీ సెంటర్ లేవని, పిల్లలకు, గర్భవతులకు ఇచ్చే పౌష్టిక ఆహారం తెచ్చుకోవాలన్నా పక్క గ్రామమైన నిమ్మలపాలెం వెళ్లాల్సి వస్తుందఎన్నారు. మాకు కమ్యూనిటీ భవనం, పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు కూడా లేవన్నారు. మాగ్రామం సంకాడ పంచాయితీ పరిధిలో ఉందో లేదో తెలియటంలేదని గ్రామస్తులు, కూటమి నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో ఊలం ఈశ్వర్ రావు, కూటమి నాయకులు, దేశగిరి గోవింద్, ఊలం బాబురావు, దేశగిరి సంజీవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారి పనులు చురుకుగా జరుగుతున్నందున జిల్లాకు ట్రామా కేర్ సెంటర్ అవసరమని, అందుకు అనుగుణంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్ ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రహదారి భద్రతా సమావేశంలో జేసి మాట్లాడుతూ ప్రస్తుతం టూరిజం సీజన్ ప్రారంభమైన నేపధ్యంలో ఘాట్ రోడ్లలో రద్దీ పెరిగే అవకాశం ఉందని, వాహనదారులు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా వివిధ ప్రాంతాలనుండి వచ్చే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని, ఘాట్ రోడ్లు 20 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కి డిజైన్ చేసినందున అంతకు మించి లోడు ఉన్న వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక వారం పాటు అవగాహన కల్పించి హెల్మెట్ ధరించని వారికి పెనాలిటీ విధించాలని సూచించారు. జిల్లాలో ఘాట్ రోడ్లలో కొమ్మలు, పొదలు తొలగించాలని, అవసరమైన చోట్ల సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, జాతీయరహదారుల సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరగని విధంగా (జీరో ఆక్సిడెంట్) డ్రైవ్ చేసిన డ్రైవర్లకు ప్రోత్సాహకం అందిస్తే వారు మరింత జాగ్రత్తగా ఉంటారని సూచించారు. గోల్డెన్ అవర్ పై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేసిచారు. జీజీహెచ్ లో పార్కింగ్ ను క్రమబద్ధీకరించి అంబులెన్సులు తిరగటానికి వీలు కల్పించాలన్నారు. ఐ ఆర్ ఎ డి లాగిన్ ప్రతి వైద్యశాలకు ఇవ్వాలని, తద్వారా రోడ్ ప్రమాదాలను నమోదు చేయడం ద్వారా ఏ ప్రాంతంలో ప్రమాదం జరిగింది, కారణాలు తెలుసుకుని వాటి నివారణకు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. సలుగు, కోరవంగి రూట్లలో బస్సులు తిప్పటానికి చిన్న చక్రాల బస్సులు అవసరం ఉన్నందున వాటి సరఫరాకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

విద్యార్థి దశలో కెరీర్ మార్గదర్శకం కీలకపాత్ర : ఐటిడిఏ పీఓ అభిషేక్

విశాలాంధ్ర-రంపచోదవరం : విద్యార్థి దశలో కెరీర్ మార్గ దర్శకం (కెరీర్ గైడెన్స్) కీలక పాత్ర పోషిస్తుందని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ పేర్కొన్నారు. విద్యార్థులు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సూపర్ 50 పేరిట పది విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. గత ఏడాది పదిలో సాధించిన ఉత్తమ మార్కులను ఈ ఏడాది విద్యార్థులు అధిగ మించాలని సూచించారు. విద్యా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. పది తరువాత తీసుకోవలని ఇంటర్మీడియట్ గ్రూపులు, ఇంటర్ తరువాత చదవ వలసిన డిగ్రీలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదువుకోవాలని అన్నారు. ఇంటర్మీడియట్లో యం.పి.సి. గ్రూపులో చేరితే ఇంజనీరింగ్ చదవడానికి అవకాశం ఉంటుందన్నారు. బైపిసి గ్రూపులో జాయిన్ అయితే సైన్సు, వైద్య విద్య, నర్సింగ్, పార్మశీ వంటి కోర్సులు చదువుకుంటే వైద్య రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ లో చేరితే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అగ్రికల్చర్, ఉద్యాన వన, పశు సంవర్ధక కోర్సులలో చేరితే ఉన్నత మైన ఉద్యోగాలు పొందవచ్చన్నారు. పది తరువాత పాలిటెక్నిక్, ఐటిఐ వంటి సాంకేతిక కోర్సులు చదివితే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న గ్రూపులలో చేరి ఉన్నతంగా చదువుకోవాలని అన్నారు. యూపి ఎస్సీ, ఎస్ ఎస్ సి, ఎపిపి ఎస్సీ పోటి పరీక్షల గురించి వివరించారు. విద్యార్థుల ఆరోగ్యయంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్ రజిని పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

బాలసదనం ఆశ్రమ వసతి గృహాన్ని అనకాపల్లి జిల్లా న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-చింతపల్లి : ఆశ్రమ, బాలసదనం పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అనకాపల్లి జిల్లా న్యాయమూర్తి జీ ధర్మారావు అన్నారు. చింతపల్లి బాలసదనం పాఠశాలను స్థానిక ఏ టి డబ్ల్యు ఓ బలిరెడ్డి జయ నాగలక్ష్మి తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించడంతోపాటు, విద్యార్థులకు మరుగుదొడ్లు, తాగునీరు, పడకల సౌకర్యాలపై బాలసదనం సూపరిండెండెంట్ వరలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. భవనాలు కొరత లేకుండా చూడాలన్నారు. ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారని, ఏ తరగతి వరకు విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారని, ఆశ్రమం నుంచి పాఠశాలలకు ఎంత దూరం వెళ్లాలన్న దానిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదువుచున్నారని, కిలోమీటరు దూరంలోనున్న జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లి విద్యనభ్యసిస్తున్నారని ఆమె సమాధానమిచ్చారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. అదే క్రమంలో వాచ్మెన్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు, స్థానిక ఐసిడిఎస్ సీడీపీవో రమణి, ఎంఈవో బోడంనాయుడు, బాలసదనం ఆశ్రమం అకౌంటెంట్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

వన్ ధన్ వికాస్ కేంద్రాలని వినియోగించుకోవాలి : కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మండలం డోకిశీల పంచాయితీ డెప్పివలన గ్రామంలో నిర్మితమవుతున్న వన్ ధన్ వికాస్ కేంద్రాన్ని (వి.డి.వి.కె) వినియోగించుకోవాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ మహిళలకు పిలుపు నిచ్చారు. ఆకస్మిక పర్యటనలో భాగంగా శుక్రవారం డోకిశీలగ్రామాన్ని ఆయన సంద ర్శించారు. అదే పంచాయితీలో నిర్మితమవు తున్న వి.డి.వి.కెను ఆయన సందర్శించి, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ గ్రామంలో నిర్మిస్తున్న వన్ ధన్ వికాస్ కేంద్రం త్వరలో పూర్తికానుందని, ఈ కేంద్రాన్ని ఇక్కడి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం ఇక్కడి గిరిజనులకు కొండచీపుర్లు తయారీపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కేంద్రం సిద్ధం కాగానే ఉత్పత్తులు ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. విడివికెలు కేవలం ఒక సీజన్ వస్తువు లకే పరిమితం కాకుండా ఏడాది మొత్తం కేంద్రంనుంచి ఉత్పత్తులు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఇందుకోసం ప్రజలకు ఇష్టమైన రంగాలను ఎంచుకోవచ్చని, వాటిలో తగిన శిక్షణను ఇప్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అల్లికలు, కుట్టుపనులు కొందరు మహిళలు చేస్తుంటారని, వాటిలో కూడా తగిన తర్ఫీదును ఇప్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ఇలా ఏడాది మొత్తం విడివికేల నుంచి ఉత్పత్తులు లభించడం ద్వారా మహిళలకు పని, ఆదాయం సమకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో ఈకేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో ఉత్పత్తులు రావాలన్నారు. ఈసమావేశంలో డిఆర్‌డిఎ పీడీ సత్యంనాయుడు, డిఎల్‌డిఓ రమేష్ రమణ, తహాశీల్దార్ వై.జయలక్ష్మి, యంపిడిఓ రూపేష్ కుమార్, సిడిపిఓ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఎ పరిధిలో గల అన్ని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు కల్పించాలని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఐటిడిఎ పరిధిలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్, హెచ్ డబ్ల్యువోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పాఠశాలల్లో జరిగే ప్రతీ కార్యక్రమం యొక్క ఫోటోలను వాట్సాప్ ద్వారా పంపించాలని అన్నారు. పాఠశాలలో అన్ని తరగతి గదులకు ఫ్యాన్లు ఉండాలని అన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని అన్నారు. ప్రతిరోజు 3 సార్లు మరుగుదొడ్లు శుభ్రం చేయించాలని అన్నారు. పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో విద్యార్థులు నిద్రించే గదుల్లో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మెనూ పక్కగా అమలు చేయాలని అన్నారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులకు సంఖ్యకు తగ్గట్టుగా చికెన్ వండటం లేదని, ఇకముందు ఇలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని అన్నారు. అదే విధంగా చికెన్ రుచికరంగా వండటం లేదని, దీనిపై వార్డెన్లు దృష్టి పెట్టాలని అన్నారు. జీసీసీ ద్వారా మాత్రమే సరుకులని కొనాలని, జీసీసీ సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత లోపించినట్లైతే వెంటనే తిరిగి ఇచ్చేయాలని సూచించారు. ఏటిడబ్ల్యువోలు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలించి, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. పాఠశాలల్లో ప్రతిరోజు తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల్లో జ్ఞాన సామర్ధ్యాన్ని పెంచాలని అన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేయాలని అన్నారు. విద్యార్థులందరికీ పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేసి, దానిని విద్యార్థులు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సబ్జెక్ట్ ఉపాధ్యాయులు లేనిచోట డెప్యుటేషన్ పద్దతిలో వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలని అన్నారు. విద్యార్థులకు అర్ధమయ్యేలా బోధన ఉండాలని అన్నారు. విద్యార్థులు ఉండి, మూతపడిన జీపియస్ పాఠశాలలను వెంటనే తెరిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఐటిడిఎ ఏపివో జి.చిన్నబాబు మాట్లాడుతూ దసరా సెలవుల అనంతరం వస్తున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ఇంకా సికిల్ సెల్ వైద్య పరీక్షలు చేయించుకోని విద్యార్థులకు వెంటనే పరీక్షలు చేయించాలని అన్నారు. గ్రామాల్లో డ్రాపౌట్స్ విద్యార్థులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని సూచించారు. టీచర్స్ డ్రెస్ కోడ్ పాటించాలని అన్నారు. జీన్స్, టీ షర్ట్స్ ధరించకూడదని అన్నారు. ప్రతీ బుధవారం పాఠశాలలో హెచ్ ఎం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో నారాయుడు, ఎటిడబ్ల్యువోలు శ్రీనివాసరావు, మంగవేణి, క్రిష్ణవేణి, ఏఎంవొ కోటిబాబు, సిఎంవొ చిరంజీవులు, జీసీడివో రాములమ్మ, సూపరిండెంట్ దేశ్, హెచ్ఎంలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన సంస్కృత పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి విజయనగరం జిల్లా స్థాయిలో నిర్వహించిన చదరంగం పోటీలలో జిల్లా పరిషత్ సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థి వల్లెపు ధనంజయరాజు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోర్జ హేమ సుందర రావునాయుడు తెలిపారు. అనంతపురంలో ఈనెల 29, 30వ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ధనుంజయరాజు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో ఎంపికకై గైడ్ టీచరుగా ఎంతో శ్రమించిన ప్రముఖ భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఉత్తరావిల్లి గోవిందరావును, సంస్కృత పండితులు జె.బి. తిరుమలాచార్యులను అభినందించారు. ఈసందర్భంగా గోర్జ కోటేశ్వర రావు, చొక్కాపు శ్రీనివాసరావు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అనుపోజు వరలక్ష్మి పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి తదితరులు విద్యార్థిని ప్రశంసించారు.

పేద పిల్లలకు పుస్తకాలు, వితరణ

విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: పట్టణంలోని కొత్తవలస ప్రాథమిక పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర భార్య అనూష పేద పిల్లలకు పెన్నులు నోటు, పుస్తకాలు సమకూర్చారు. నాయకులు వాటిని పిల్లలకి అందజేశారు. ప్రభుత్వం పేద పిల్లల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తనవంతుగా చిరు సహాయం అందిస్తూ అనూష ఆదర్శంగా నిలిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.

జానుమల్లువలసలో పల్లె పండుగ

విశాలాంధ్ర-సీతానగరం : పల్లె పండుగ వారోత్సవాలు, అన్నిగ్రామాల్లో జరుగుతున్నాయని ఎంపీడీఓ పాండ్రంకి త్రివిక్రమ రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని జానుమల్లువలస గ్రామంలో శుక్రవారం కార్యక్రమం జరిగింది. పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణానికి శంకుస్థాపనలు, ట్రెంచ్ కటింగ్, గోకులాలు నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో త్రివిక్రమరావు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలి

సబ్ కలెక్టర్ అశుతోశ్ శ్రీవాస్తవ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/కొమరాడ : చదువుతో పాటు ఇతర కార్యకలాపాల్లో ఆసక్తి పెంచుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ అశుతోశ్ శ్రీవాస్తవ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. కొమరాడలోని కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం (కెజిబివి)ను శుక్రవారం పీఓ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినుల హాజరుపట్టీని, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. తరగతి గదులను,వంట గదిని పరిశీలించిన ఆయన 10వ తరగతి విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. విద్యాలయంలో అందుతున్న విద్యా ప్రమాణాలు,నాణ్యమైన ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఇతర కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉండాలన్నారు. ముఖ్యంగా క్రీడల పట్ల ఆసక్తి పెంచు కోవాలని సూచించారు. క్రీడలతో నూతన ఉత్తేజం లభిస్తుందని, ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడు తుందని చెప్పారు. అంతే కాకుండా ఇతర కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేలా చేస్తుందని, క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని గుర్తు చేశారు. అందుకే ప్రతి విద్యార్థి వారికి నచ్చిన కార్యకలాపాల్లో పాల్గొనాలని హితవు పలికారు. ఈ పర్యటనలో విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను కళాశాలలకు పంపించాలంటూ తల్లిదండ్రులకు మోటివేషన్

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావు ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యలో కళాశాల మానేసిన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటి వద్దకు వెళ్లి కళాశాలకు విద్యార్థులు తప్పనిసరిగా రావాలని, తప్పనిసరిగా పంపించా లని మోటివేట్ చేయడం జరిగింది. కళాశాల నుండి సుమారుగా 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుమ్మలక్ష్మిపురం, కురుపాం, జియ్యమ్మవలస మండలాలలో ఉన్న పెల్లివలస, మంత్రజ్వాల, రేగిడి, టికె జమ్ము, పి.టి మండ గ్రామాలకు కళాశాల అధ్యాపకులు రవికుమార్, లక్ష్మణరావు, సోమేశ్వరరావు, రామకృష్ణ, శ్యామలరావు, రవి, తదితరులు వెళ్లడం జరిగింది. మధ్యలో కళాశాల మానేసిన విద్యార్థిని, విద్యార్థులు ఇళ్ల వద్దకు అధ్యాపకులు నాలుగు టీములుగా ఏర్పడి పాచిపెంట, సాలూరు, గరుగుబిల్లి, మక్కువ, కొమరాడ, జీఎల్ పురం, కురుపాం తదితర మండలాల్లోని గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులతో విద్యార్థులను తప్పనిసరిగా కళాశాలకు పంపించాలని మోటివేట్ చేయడం జరిగింది.

రూరల్ ఎస్ఐగా సంతోషికుమారి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలోని పార్వతీపురం రూరల్ ఎస్సైగా బి. సంతోషి కుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రూరల్ ఎస్సైగా విధులు నిర్వహించిన దినకర్ వి ఆర్ కు బదిలీ కావడంతో పట్టణ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సంతోషి కుమారిని జిల్లా ఎస్పీ రూరల్ కు బదిలీచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల సూచనల మేరకు విధులను నిర్వహిస్తానని, ప్రజలకు నిరంతరం అందుబాటులో అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు.

అభివృద్ధికి అండగా గ్రామాల్లో పల్లె పండుగ

విశాలాంధ్ర-కురుపాం : కూటమి ప్రభుత్వం అభివృద్ధికి అండగా గ్రామాల్లో పల్లె పండుగ నిర్వహిస్తోందని తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ కెవి కొండయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని గుమ్మిడి గూడ, గుజ్జుపాడు, కురుపాం, కిచ్చాడలలో సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లుగా నిలిచి పోయిన అభివృద్ధి కూటమి ప్రభుత్వం నాలుగు నెలల్లో ప్రారంభించిందని అన్నారు. ఎంపీడీవో ఉమామహేశ్వరి, ఈఓఆర్డీ రమేష్, ఉపాధి ఎపిఓ బావాజీ, మండల ఇంజనీరింగ్ అధికారి పి.నాగేశ్వరరావు, జనసేన నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మండలంలోని మక్కువ మండలం బంగారువలస, తూరుమామిడి, సరైవలస, గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుల, గుల్ల వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెలు అభివృద్ధి చెందాలని ఆలోచనతో గ్రామంలో సిసి రోడ్లు, కాలువలు పారిశుధ్య త్రాగునీరు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం పల్లెలు ప్రగతి పదంలో పట్టుకొమ్మల్లా ఉండాలని అన్నారు పల్లె పల్లె పండగ కార్యక్రమం లో భాగంగా భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు తో పాటు, టిడిపి నాయకులు మల్లేశ్వరరావు, శంకర్ నాయుడు పాల్గొన్నారు మరియు ఉపాధి హామీ ఏపీవో ఈశ్వరమ్మ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విలీన సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన టీడీపి నాయకులు

విశాలాంధ్ర-ఎటపాక: మంగళగిరి టీడిపి మహిళ & శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ , అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసిన అరకు పార్లమెంటు మువ్వా శ్రీనివాస్ నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి, నాలుగు ముంపు మండలాలలో ఉన్న సమస్యల గురించి వివరించారు. మరీ ముఖ్యంగా 2019లో గత ప్రభుత్వం 11 మండలాలను పాడేరు జిల్లాలో కలపడం జరిగింది దీని వలన ఏ సమస్య వచ్చినా కలెక్టర్, ఎస్పీ దగ్గరకు వెళ్లాలంటే మినిమమ్ 350 కిలోమీటర్లు వస్తుంది దీనివలన మేము అనేక ఇబ్బందులు పడుతున్నామనీ, రంపచోడవరం నియోజవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా చేస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, ప్రతేక జిల్లాపై గుమ్మడి సంధ్యారాణి వివరించమన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు పల్లె పండుగ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : పల్లె పండుగ వారోత్సవాలు, అన్నిగ్రామాల్లో జరుగుతున్నాయని ఎంపీడీఓ పాండ్రంకి త్రివిక్రమ రావు తెలిపారు. శుక్రవారం నాడు మండలంలోని గాదెలవలస, కోట సీతారాంపురం, అంటిపేట గ్రామాల్లో కార్యక్రమం జరిగింది. పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణానికి శంకుస్థాపనలు, ట్రెంచ్ కటింగ్, గోకులాలు నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో త్రివిక్రమరావు తెలిపారు. కలెక్టర్, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఈనెల 22 వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమాలను ముమ్మరంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగస్తులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో పల్లె పండుగ వారోత్సవాల ద్వారా పనులకు శంకుస్థాపనలు చేయడమేకాక ఆయా గ్రామాల్లో సమస్యలను కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నేడు మండలంలోని గెద్దలుప్పి గ్రామంనుండి కొత్తవలస వరకు బీటీ రోడ్డును ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

సీతంపేట : మండలం పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మగాంధీ జాతీయ ఉపాది హామీ నిధులతో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆదేశాల మేరకు సీతంపేట మండల పరిధిలో చాకలిగూడ, కిండంగి, రోలుగూడ, గులుమూరు, జకబడదుగూడ గ్రామాల వద్ద పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐటిడిపి కోఆర్డినేటర్ హిమరక.పవన్, క్లస్టర్ చంద్రశేఖర్ మరియు మండల యూత్ కన్వీనర్ సంతోష్ కుమార్ మురళి రాజేంద్ర, జడ్పిటిసి మరియు సర్పంచులు .మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

పీఓ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు డివిజన్లోని ఎక్కడికి అక్కడ పరిసరాలు పరిశుభ్రత చేసుకునే బాధ్యత అందరిపై ఉందని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం సంత మార్కెట్లోఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో, సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ ఈ డివిజన్లోని ప్రతి కార్యాలయంలోనూ, సంత మార్కెట్లోనూ, మెయిన్ సెంటర్‌లోనూ ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. చింతూరు లోనూ ప్రతి షాపులో చెత్త కుండీ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించిన ఎడల కొంతమేర దోమల బారిన పడకుండా వివిధ వ్యాధులు రాకుండా ఉండవచ్చని ఆయన అన్నారు. ప్రతి బుధవారం చింతూరు లో జరిగే సంత మార్కెట్లో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో, ప్రజా ప్రతినిధులతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛభారత్గా తీర్చిదిద్దే విధంగా అందరు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ అపూర్వ భరత్ సంతపాకల నందు పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం కన్నారావు, తహసీల్దార్ చిరంజీవి, గుంపన పల్లి మోహన్, చింతూరు ఎంపీడీవో, ఏఈ బుచ్చిబాబు, ప్రసాద్, ఆసిఫ్, చిన్నారెడ్డి, రియాజ్, సచివాలయం సిబ్బంది, చింతూరు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనటం జరిగినది.

పెద్దమట్టపల్లి - బూరుగువాడ గ్రామాల వరకు బిటి రోడ్డు నిర్మించాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం శాఖా మహాసభలు గురువారం మండలంలోని పెద్దమ్మటపల్లి గ్రామంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి, నివాళులర్పించి, గ్రామంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మహాసభలో ముఖ్య అతిథుగా మండల కార్యదర్శి సోయం చిన్నబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న గిరిజనులు బతుకులు మారట్లేదనీ, రహదారులు గోతులమయంగా మారడంతో వాహనదారులు, ప్రజలునానా ఇబ్బందులు పడుతున్నారని పెద్దమట్టపల్లి నుండి బూరుగువాడ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని. ప్రజలు మండలానికి రావాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుందని రాత్రి వేళలో ఆసుపత్రులకు వెళ్లాలంటే వాహనాలు వెళ్లే పరిస్థితి లేదని ఈ రోడ్డు వేయటం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తక్షణమే ఈ రోడ్డు మంజూరు చేయాలని, పెన్షన్ అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని కొత్త పెళ్లయిన వారికి రేషన్ కార్డు మంజూరు చేయాలని , తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని తక్షణమే వారికి పట్టాలు ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న తుని ఆకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతనంగా కారం సత్తిబాబు రెండోసారి శాఖ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెట్టిలక్ష్మి, పూనం. జయమ్మ, మీడియం. సీతయ్య, బడిషా నాగేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా గుర్తించాలని రేఖ పల్లి పంచాయతీ సర్పంచ్ పూనెం సరోజినీ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ఆదేశాల మేరకు రేఖపల్లి పంచాయితీలో ప్రభుత్వ కార్యాలయాలు హాస్టల్స్ రోడ్లపై శ్రమదానం కార్యక్రమం వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో, సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్, పూనం. సరోజిని ఎంపీడీవో, సెక్రటరీ, మాట్లాడుతూ ఈ పంచాయతీలో ప్రతి కార్యాలయంలో ను ఎంపీడీవో కార్యాలయం మినీ గురుకులం బ్యాంకు ఎం ఈ ఓ ఆఫీస్, మెయిన్ సెంటర్ లోనూ ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని, రేఖ పల్లిలో ను ప్రతి షాపులో చెత్త కుండీ ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించిన ఎడల దోమల బారిన పడకుండా వివిధ వ్యాధులు రాకుండా ఉండవచ్చని ప్రతి శుక్రవారం మండలంలో జరిగే శ్రమ దాన కార్యక్రమాలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పారిశుధ్యం కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, సంబంధించిన అధికారులతో కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛభారత్ తీర్చిదిద్దే విధంగా అందరు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ అంగన్వాడి సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడవి మృగాలతో తీసుకోవాల్సిన జాగ్రత్తపై గిరిజనులకు అవగాహన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఎలుగుబంటి దాడిలో గాయపడిన పిత్తగూడ గ్రామంలో శుక్రవారం అటవీ శాఖ అధికారులు సందర్శించి క్రూర మృగాలు అడవి మృగాలు తారసపడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఎలుగుబంటి దాడిలో గాయపడిన ఆ గ్రామస్తులను అటవీ శాఖ అధికారులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డివిజనల్ అధికారి వెంకయ్య చౌదరి, ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు చాలా అరుదుగా జరుగుతాయని చెప్పారు. జరిగిన సంఘటనపై పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందే విధంగా అధికారులతో చర్చించి నష్టపరిహారమందే విధంగా కృషి చేస్తామన్నారు. ఎలుగుబంటి సంచారం గురించి చుట్టుప్రక్కల గ్రామాలకు దండోరా వేయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలందరిని అప్రమత్తంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి అప్పన్న, బీట్ అధికారులు రేణుక, అభిలాష్, ఉద్ధంగి ,రామచంద్రరావు, చంటి, సర్పంచ్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్ విధానాన్ని రద్దు చేయాలి

విద్యుత్ రెవెన్యూ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

విశాలాంధ్ర-బెలగాం : పెరిగిన ట్రూ ఆఫ్ విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారాలు పెంచే స్మార్ట్ మీటర్ ను రద్దు చేయాలని సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అన్నారు. స్మార్ట్ మీటర్లు విద్యుత్ చార్జీల పెంపుదల విధానాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం పార్వతీపురం విద్యుత్ రెవెన్యూ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఈఈ కె. గోపాలరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రెడ్డి వేణు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్ విధానాలను టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరించబోదని ఎన్నికల ముందు, అనంతరం చంద్రబాబు ప్రకటించారని, గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీలు (ఇందనపు సర్దుబాటు చార్జిలు) పేరుతో గత రెండేళ్ళ నుంచి నడుస్తున్న ఇరవై వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తీవ్రంగా సిపిఎం పార్టీ ఖండిస్తుందని, ఈ విధానాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని పేర్కొన్నారు. గత ఏప్రిల్ నుంచి ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో నెలకి ఆరువందల బిల్లు ఉన్న వాళ్లకి వెయ్యి రూపాయలు, పన్నేడొందలు ఉన్నవాళ్ళకి మూడు వేలు, ఆపై ఉన్నవాళ్ళకి ఆరువేల రూపాయలు పెరిగిన బిల్లులు వస్తున్నాయని అలాగే గతంలో స్మార్ట్ మీటర్లలను వ్యతిరేకించిన తెలుగుదేశం ప్రభుత్వం, వారి కూటమి అదే కంపెనీలతో ఒప్పందం చేసుకుని స్మార్ట్ మేటర్లను విశాఖ, శ్రీకాకుళం లాంటి సిటీల్లో అమలు చేస్తుందని, ప్రస్తుత ఫోన్ రీచార్జి లాగా ముందుగా బిల్లులు చెల్లించుకునే ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన నిర్ణయం, మోపబడిన ఈ ట్రూఅప్ చార్జీలను ఉపసంహరించుకుంటూ రెగ్యులేటరీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలని అలాగే ప్రజల పైన రైతుల పైన భారాలు వేసే స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీలు కూడ తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గొర్లి వెంకటరమణ, బంటు దాసు, బి. సూరిబాబు, పాకల సన్యాసిరావు, మాన్యం గౌరి, సిహెచ్. చంద్రబాబు, వెంకటమ్మ , గౌరమ్మ, బలరాం, ప్రభ, పి. రాజశేఖర్, బలరాం, శివున్నాయుడు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

పేదవారికి ఒక న్యాయం... పసుపు నాయకులకు ఒక న్యాయమా..?

- ఇసుకపై నిర్దిష్టమైన ఆదేశాలు కలెక్టర్ ఇవ్వాలి
- అభివృద్ధి పనులకు ఇసుక ఎక్కడ నుండి వస్తుంది?
- మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇసుక పాలసీ వలన పేదలకు లబ్ధి చేకూరదని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు.శుక్రవారం తన నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక పాలసీ ప్రభుత్వానికి ప్రజలకు ఇద్దరకీ సమస్యగా మారిందన్నారు. ఇసుక ఫ్రీ అని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కన్నా ఇప్పుడు ఇసుక అధిక రేట్లకు కొనుగోలు చేసే పరిస్థితి కూటమి ప్రభుత్వం ఏర్పరచిందన్నారు. స్థానికంగా ఇసుక లభించే ప్రాంతాల నుండి స్వంత అవసరాల నిమిత్తం ఇసుక రవాణా చేసుకోవచ్చని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారన్నారు. స్వంత అవసరాల కోసం తీసుకుని వెళ్లటానికి ఇసుక అవసరం ఉన్నవారందరికీ ట్రాక్టరు, ఎద్దుల బండ్లు ఉండవు కదా అని ప్రశ్నించారు. ఇసుకను తరలించే ట్రాక్టర్లు వైకాపాకు చెందినవి అయితే అధికార్లు పట్టుకొని అపరాధ రుసుము వసూలు చేస్తున్నారన్నారు. తెదేపాకి చెందినవారు యథేచ్ఛగా పట్టణంలో తహశీల్దారు కార్యాలయం మీదుగా పట్టపగలు రవాణా చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ విధానం సరికాదని ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. తహశీల్దారు కార్యాలయం ఆవరణలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి అంటూ ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే తహశీల్దారు చూస్తూ ఊరుకుంటున్నారన్నారు. అన్న క్యాంటీన్ నిర్మాణానికి అయినా, ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి పనులకు అయినా కాంట్రాకర్లకు ఇసుక కోసం ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వ పనులకి ఇసుక అంటూ ఇసుక అక్రమ రవాణాకు అవకాశం కల్పించకూడదన్నారు. ఇటీవల ఇసుక లోడ్‌తో ఉన్న ట్రాక్టరును రెవిన్యూ సిబ్బంది పట్టుకున్నప్పటికీ ఎటువంటి కేసు నమోదు చేయకుండా తహశీల్దారు ఎందుకు విడిచిపెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. తహశీల్దారు పనితీరు బాగోలేదన్నారు. రెడ్‌బుక్ విధానం తెదేపాది అయితే గుడ్‌బుక్ విధానం వైకాపాదన్నారు. గుడ్ బుక్‌లో తమ పనితీరు ద్వారా ప్రజలను మెప్పించే అధికారుల పేర్లు నమోదుచేసి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారందరికీ మెరుగైన ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తామన్నారు. వైకాపా వారిని వేధిస్తున్న అధికారులపై పోరాటం చేస్తామని చెప్పారు. తహశీల్దారుపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తానన్నారు. ఇసుక సరఫరాపై ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను ఉద్యోగులు అనుసరించాలి కానీ కూటమి నాయకులు చెప్పినట్లు నడుచుకోవడం సరికాదన్నారు. ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చెయ్యాలన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఇసుక అవసరం ఉన్నవారందరికీ ఉచితంగా సరఫరా చేసుకొనే అవకాశం కల్పించాలన్నారు. అలా కాదని పార్టీల పరంగా అధికారులు వివక్ష చూపితే ప్రజా పోరాటం ఆపై న్యాయం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాదు వైకాపా పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, సీనియర్ నాయకులు దండిశ్రీను, గిరి రఘు, మువ్వల ఆదయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : ట్రూ ఆప్ చార్జీల పేరుతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై 8,124 కోట్ల రూపాయల అదనపు భారం మోపనుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై భారం మోపే పనిలో పడిందన్నారు. ఇందులో భాగంగా గత వైకాపా ప్రభుత్వ హయంలో ఐదేళ్ల క్రితం వాడిన విద్యుత్ కి సంబంధించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు హయంలో విద్యుత్ వినియోగదారులపై 8, 124 కోట్ల రూపాయల భారం మోపబోతుందని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము అధికారంలో రాగానే ప్రజలపై ఏ రకమైన భారం మోపమని, ధరలు పెంచబోమని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు, ఎస్సీ ఎస్టీ, బి సి మైనార్టీలకు, 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ ఉండేదని, గత ఐదు ఐదేళ్లలో వాడిన విద్యుత్ కి ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో బిల్లులు ఇస్తే ఉచిత విద్యుత్తు లేనట్టేనని, ప్రజలు గృహ విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వినియోగదారులకు సిపిఎం పార్టీ వెన్నంటి ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటిన ప్రజలకు ఇచ్చిన హామీ, పెన్షన్ తప్ప ఏది అమలు చేయలేదన్నారు, సూపర్ సిక్స్ పథకాల్లో ఏది అమలు కాలేదని దుయ్యబట్టారు. గిరిజన ప్రాంతంలో పిసా గ్రామ సభలకు ఉన్న అధికారాన్ని ప్రభుత్వం విస్మరించి మద్యం దుకాణాల్లో పిసా కమిటీ పర్యవేక్షణ తీసుకోలేదని, గిరిజనేతరులకు మద్యం దుకాణాలు ఆమోదించారని, ఇదేనా గిరిజన చట్టాలకి, హక్కులకి ఇచ్చే గౌరవం అని నిలదీశారు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సగటు మనిషికి కొనుగోలు శక్తి పెరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రభుత్వాలు మారిన ప్రజల మరియు గిరిజనులు జీవన విధానం మారలేదని ఇది ప్రభుత్వాల వైఫల్యం అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, పాంగి ధనుంజయ్, మండల కమిటీ సభ్యులు, సాగిన చిరంజీవి,కిలో సింహాచలం మజ్జి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఎర్రబంధకు ఆర్‌టీసీ బస్ పునరుద్ధరణ

- ఎర్ర బొమ్మల, కొమ్మంగి పంచాయతీల ప్రజల ఐదేళ్ల కల సాకారం
- ఫలించిన సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పండయ్య, సత్తిబాబుల కృషి

విశాలాంధ్ర-చింతపల్లి : ఎర్ర బొమ్మల కొమ్మంగి పంచాయతీల ప్రజల ఆర్టీసీ బస్సు సౌకర్యం కల ఎట్టకేలకు సాకారం అయింది. గతంలో ఎర్ర బొమ్మల పంచాయితీ కొండ వంచుల వరకు, కొమ్మంగి పంచాయతీ కేంద్రం వరకు మరొక ఆర్టీసీ సర్వీసు తిరిగేవి. కార్యక్రమంలో ఈ రెండు మార్గాలలో రహదారులు అధ్వాన్నంగా తయారు కావడంతో ఆర్టీసీ అధికారులు ఆ రెండు సర్వీసులను నిలిపివేశారు. దీంతో ఆ రెండు పంచాయతీల ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యానికి నోచుకోక ఆటోలను, ద్విచక్ర వాహనాలను ఆశ్రయించారు. అధ్వన్న రహదారిలో ఆటోలు ద్విచక్ర వాహనాలపై రాకపోకలు చేసిన ప్రజలు అనేకమార్లు ప్రమాదాలకు గురయ్యారు. ఈ సమస్యలను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పలుమార్లు ఆర్టీసీని పునరుద్ధరించాలని విన్నవించినప్పటికీ రహదారి సక్రమంగా లేని కారణంగా ఆర్టీసీ అధికారులు బస్సును తిప్పేందుకు నిరాకరించారు ఈ క్రమంలో పెద్దగెడ్డ గ్రామం నుంచి కొమ్మంగి పంచాయతీ కేంద్రం మీదుగా ఎట్టకేలకు తారు రోడ్డు సౌకర్యం సమకూరడంతో సిపిఐ పార్టీకి చెందిన ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, సర్పంచ్ లోతా పండయ్యలు ఆ పంచాయతీల గ్రామాల ప్రజలతో కలసి ఆర్టీసీ అధికారులకు ఎర్రబంద వరకు ఆర్టీసీ సర్వీసును పునరుద్ధరించాలని కోరడంతో వారి కృషి ఫలితంగా ఎట్టకేలకు శుక్రవారం పెద్దగెడ్డ నుంచి కొమ్మంగి, కుడుపు సింగి, పెద్దూరు మీదుగా ఎర్ర బంధ గ్రామానికి ఆర్టీసీ అధికారులు బస్సును పునరుద్ధరించారు. దీంతో ఎర్ర బంధ గ్రామస్తులతో పాటు కొమ్మంగి, కుడుపు సింగి, పెద్దూరు, కొండ వంచుల తదితర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎర్ర బొమ్మల సర్పంచ్, ఎంపీటీసీలు మాట్లాడుతూ మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న తమ పంచాయతీలు ఇంతకాలం ఆర్టీసీ సౌకర్యానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. రహదారి సమస్యతో సతమత మవుతున్న తమకు రవాణా సమస్య కూడా ఉండడం వలన ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఎట్టకేలకు పెద్దగెడ్డ నుంచి కొమ్మంగి మీదుగా తారు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ఎర్రబొమ్మల, కొమ్మంగి పంచాయతీలకు ఆర్టీసీ సదుపాయం కలిగినట్లు అయిందన్నారు. ఆర్టీసీ సదుపాయం కల్పించిన ఆర్టీసీ అధికారులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రగతికి అండగా పల్లె పండగ

విశాలాంధ్ర-చింతపల్లి : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అల్లూరి జిల్లా పాడేరు నియోజవర్గం చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతీ లబ్బంగి కొత్త వీధి గ్రామంలో పల్లె పండుగ ప్రగతికి అండగ అనే కార్యక్రమంలో 750 మీటర్ల మట్టి రహదారి నిర్మాణానికి ఎన్డీఏ కూటమి నాయకులు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్ని రాజుబాబు మాట్లాడుతూ గ్రామ సభల్లో తీర్మానించిన పని ప్రకారమే అభివృద్ధి కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో గ్రామాలలో అభివృద్ధి పనులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామసభల ద్వారా సమస్యలను గుర్తించి అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పనులను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు పొత్తూరు.రామ్మూర్తి ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు డొంకడా సత్యనారాయణ, గడుతూరి అన్నపూర్ణ, చొక్కాకుల రమణ, సురకత్తి జయ, వాడకాని రాజకుమార్, బీ.

సోమలింగంపడాల్, ఎస్.బాలకృష్ణ, కే.రాజేష్, రామారావు, ఎస్.సంతోష్, కృష్ణమూర్తి, జగన్నాధం, జీఎస్ఆర్ (శ్రీను), వినీత్, గొర్లి రమణ, పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, లబ్బంగి కొత్త వీధి గ్రామ పెద్దలు రాజుబాబు, ఎర్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-వై రామవరం : చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు కు దూరంగా ఉండాలి అని వై.రామవరం ఎస్ఐ బి.రామకృష్ణ విద్యార్థులకు సూచించారు.శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆయన వీటిపై అవగాహన కల్పించారు.గంజాయి అక్రమ రవాణా,నాటుసారా విక్రయాలు, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలి అన్నారు.రోడ్డు ప్రమాదాలు నివారణకు సహకరించాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి మార్గాలను

ఎన్నుకోవాలని ఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరకృప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక రైతు బజార్ దగ్గర గల విశ్రాంత ఉద్యోగుల భవనములో మెడ్ ప్లస్ హాస్పిటల్ వైజాగ్ వారి సౌజన్యముతో ఉచిత వైద్య శిబిరం,అవగాహన సదస్సు శనివారం నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ జిల్లా యూనియన్ అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం తెలిపారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఏ రమేష్,డాక్టర్ వైవిఎస్ అనిత, డాక్టర్ గుణవర్ధన్ పాల్గొంటారని కావున ఈ వైద్య శిబిరాన్ని పార్వతీపురం పట్టణ సమీప ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే పీహెచ్‌పి సభ్యులకు వివిధ రోగాలపైన అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లాలోని పిహెచ్‌పి సభ్యులందరూ ఈ అవగాహన సమావేశానికి హాజరు కావాలని కోరారు.

వీరఘట్టం పోలీసు స్టేషన్‌లో సీజ్ చేయబడిన వాహనాలు వేలం

విశాలాంధ్ర-వీరఘట్టం : పోలీస్ స్టేషన్లలో ఏపీ ఎక్సైజ్ ఆక్ట్ మరియు ఏపీ ప్రొహిబిషన్ యాక్ట్ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు సంబంధించిన ఎస్పీ, పార్వతీపురం మన్యం జిల్లా వారు ఆక్షన్ ఆర్డర్స్ జారీచేయగా, వారి ఉత్తర్వులు ప్రకారం తే 19.10.2024 దిన వీరఘట్టం పోలీస్‌స్టేషన్ ఆవరణలో సదరు మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో రిక్షా (మొత్తం నాలుగు వాహనాలు) వేలం జరగనున్నందున ఆసక్తి కలవారు ఆక్షన్ లో పాల్గొని, సదరు వాహనాలను పాడుకోవలిసినదిగా కోరడమైనది.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

సిపిఎం నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-సీతంపేట : మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ చేసుకుంటూ 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అదేవిధంగా పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై పడిన ఆర్థిక భారాన్ని ప్రభుత్వం స్పందించి తగ్గించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్తు అందించాలని కొన్ని గిరిజన గ్రామాలకు విద్యుత్ వైర్లు దిగువుగా ఉండటం వలన ప్రాణాపాయం ఉందని అటువంటి ప్రాంతాలలో నూతన విద్యుత్ పోల్స్ వేయాలని విద్యుత్ శాఖ సిబ్బందికి సిపిఎం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆరిక. భాస్కరరావు, పాలక. సాంబయ్య, శ్రీరాములు, దారపాడు సర్పంచ్ జీలకర్ర. సుందరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పల్లెలు అభివృద్ధే లక్ష్యంగా 'పల్లె పండుగ కార్యక్రమం

విశాలాంధ్ర-ఎటపాక : గ్రామాల్లో అ భివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. శుక్రవారం ఎటపాక మండలం కృష్ణవరం లో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా గ్రామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కంటి రాజు, సెక్రటరీ విజయ, మహిళ పోలీస్ కృష్ణవేణి, అగ్రికల్చర్ భార్గవి, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, వెటనరీ రాంప్రసాద్, ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మీ, ఆశ వర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం

దేవరపల్లి గ్రామ పంచాయతీలో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా నిర్ణయించినటు వంటి నిధులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు పల్లె పండుగ ఇప్పటి నుండి ప్రతిరోజు జరగాలని. ఎందుకంటే గత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పల్లె పండగలు జరుపుకుంటూ పండగ వాతావరణం తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, కూటమి నాయకులు ముట్టడం రామకృష్ణ, కాకూరు శేఖర్, గుమ్మడి రాజబాబు, లకే రామారావు, శెట్టి రామరాజు, కిల్లో గోపాల్, ఉపాధి హామీ పథకం అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిపల్లి గిరిజన బాలికల పాఠశాలను మెజిస్ట్రేట్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సాలూరు : మండలంలో మామిడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం సాయంత్రం గజపతినగరం కోర్టు మెజిస్ట్రేట్ బి.కనకలక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కలిగిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మౌలికవసతులు కల్పనను పరిశీలించారు. విద్యార్థుల స్థితి గతులను సామర్థ్యాన్ని పరీక్షించారు. బోధన తీరును, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. మోనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారని వార్డెన్ విజయని అడిగి తెలుసుకున్నారు. 198 మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్ చెప్పగా వారందరికి సరిపడినంత మౌలికవసతులు ఉన్నాయా లేవా అని పరిశీలించారు.

పల్లె పండుగలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర-గంగవరం : మండలం, ఎండపల్లి పంచాయితీ, ఎండపల్లి, ఈ రామవరం గ్రామల్లో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకం ద్వారా ఎండపల్లిలో క్యాటిల్ షెడ్ శంకుస్థాపన చేశారు. ఈ రామవరంలో ఫారం పండు పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, ఎక్స్ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, ఎంపీపీ మండల పరిషత్ ఏవో సిద్దేశ్వరరావు, సర్పంచ్ బి రామలక్ష్మి, ఎక్స్ సర్పంచ్ సర్పి సూరమ్మ, భూత్ ఇన్చార్జులు ముర్రం చిన్న సరసన్న దొర, కోటం బాపన్న దొర, దాని సీతమ్మ, రేవుల అబ్బాయి రెడ్డి,మడకం సత్తిబాబు, పంచాయతీ సెక్రటరీ శివ గణపతి, ఎన్ఆర్ఈజీఎస్ టిఏ సీతాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సి బాలరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, పోలీస్ శాఖ వారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

తహసిల్దార్, ఎంపీడీవోలను కలసిన జనసేన పార్టీ నాయకులు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై సరస్వతిని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో హెచ్ శశిభూషణరావులను శుక్రవారం మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకముగా కలిసి శాలువాలతో సత్కరించి నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీలారాణి, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్‌రెడ్డి, మండల కార్యదర్శులు బాగుల అంజనరావు, పెట్టా నాగేంద్ర, ముంజపు శ్రీరామ్, కెచ్చల పోసిరెడ్డి, ములకాల కిషోర్, యూత్ నాయకులు ముంజపు సాయిరాం,గూటాల సమ్మరాజు, పెడపెట్ల పవన్ కళ్యాణ్,ముత్యాల దుర్గాప్రసాద్, ముత్యాల నవీన్, సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, ముత్యాల చక్రపాణి పాల్గొన్నారు.

ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

విశాలాంధ్ర-కూనవరం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో పల్లెపండుగ వారోత్సవాలు కూనవరం పంచాయతీ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ హేమంత్ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో ప్రతి ఒక్కరూ వంద రోజుల పనిని సమర్థవంతంగా వినియోగించుకొని తద్వారా గ్రామాల అభివృద్ధికి దోహదం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆకాంక్ష అని అన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండారు సాంబ శివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డిపాటి ప్రసాద్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బుడుగుల బద్రి, ఎస్కే షరీఫ్, బిజెపి నాయకులు నోముల సత్యనారాయణ, ఏపీఓ శ్రీకాంత్ శ్రీరామ్ పవన్ అశోక్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో శ్రమదానం

విశాలాంధ్ర-వై.రామవరం : ప్రత్యేక పారిశుధ్య పక్షోత్సవల్లో భాగంగా ఎంపీడీవో బాపన్న దొర ఆద్వర్యం లో శుక్రవారం మండలం లో పలు పంచాయితీ లలో శ్రమదానం కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే హౌసింగ్ డే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

కాఫీ రైతులకు జీసీసీ గిట్టుబాటు ధర

విశాలాంధ్ర అనంతగిరి : కాఫీ రైతులకు తూకాల్లో మోసం లేకుండా గిట్టుబాటు ధరతో కాఫీ కొనుగోలు చేస్తున్నామని, కాశీపట్నం బ్రాంచి జీసీసీ మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. మండలంలోని టోకూరు పంచాయితీలో బల్యగుడ, సీసాగుడ, నిసానిగుడ, దొరగుడ గ్రామాల్లో కాఫీ రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం గ్రామాల్లో రైతులతో మురళీ కృష్ణ మాట్లాడుతూ.. పార్చుమెంట్ రూ.285, చెర్రీ రూ.150, రోబస్టా రూ.80 రైతులు ఇంటివద్దనే కొనుగోలు చేస్తున్నామన్నారు. దళారులు అధిక ధరలు ఆశ చూపించి తప్పుడు తూకాలతో మిమ్మల్ని మోసం చేస్తున్నారని అందుకు ప్రతిఒక్క రైతు గుర్తించుకుని ప్రభుత్వ సంస్థ అయినా గిరిజన సహకార సంస్థకు కాఫీ విక్రయించి లాభాలు అర్జించాలని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ రైతులకు మరిన్ని పోషకాలు అందిస్తామని సూచించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది అప్పన్న దొర, బలరాం, ముత్యాలు, అప్పలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలంలోని ఇందుకూరు పేట లోని మండల విద్యా వనరుల కార్యాలయం లో గత రెండు రోజులుగా 3 నుంచి 10వరకు గల అన్ని యాజమాన్యం ఉపాధ్యాయులు కు నిర్వహించిన శిక్షణా తరగతులు నేటితో ముగిశాయని మండల విద్యాధికారి శీరసం బాలుదొర శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు. దీని రీసోర్స్ పర్సన్ లుగా మడకం రామ కృష్ణ ఎస్ ప్రసాద్ బాబు లు వ్యవహరించారన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి : హౌసింగ్ ఏఈ

విశాలాంధ్ర-హుకుంపేట : గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి హౌసింగ్ ఏఈ ఈశ్వరి అన్నారు. తీగల వలస పంచాయతీ ఓలు బెడ్డ గ్రామంలో గృహ నిర్మాణ పనులను శుక్రవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు.ప్రతి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రౌండింగ్ మేళ కార్యక్రమం ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేయాలని ఆదేశాలను నిర్వహించ డం జరుగుతుందని ఆమె తెలిపా రు. ప్రధానమంత్రి జన్మన్ పథకం 2023-24, 2024-25 సంవత్సరం లో భాగంగా నిరుపేదలకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్మాన్ యోజ న పథకం ప్రవేశపెట్టిందని ఒక గృహ నిర్మాణానికి రెండు లక్షల 39000 చొప్పున ప్రభుత్వం నిధులు మందులు చేసిందన్నారు. గృహ నిర్మాణాలు చేపట్టిన మొదటి వారం రోజుల్లోనే బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుందని మంజూరైన ప్రతి ఒక్క రు లబ్ధిదారులు నూతన గృహ నిర్మాణాలకు ప్రారంభించాలని ఆమె అన్నారు. మండలంలో 1088 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన గృహాలు మంజూరైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలన్నారు. పంచాయతీ సర్పంచ్ కిల్లో బెసు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించండి



విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలోని ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలోని అరవై ఏళ్ళ పైబడిన అవ్వా, తాతలకు కంటి చూపు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వైద్య ఆరోగ్య, స్త్రీశిశు సంక్షేమ, విద్యాశాఖ అధికారులతో పాఠశాల విద్యార్థులకు కంటి చూపు పరీక్షల నిర్వహణపై సమీక్షాసమావేశం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల1నుంచి గ్రామ సచివాలయం పరిధిలోని నిర్వహించనున్న కంటి చూపు స్క్రీనింగ్ పరీక్షల శిబిరం సమయాన్ని ముందుగా ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ అనంతరం అవసరమైతే అవ్వా, తాతలకు కళ్ళ అద్దాలు, అంతర్ సుకుసుమం(కేటరాక్ట్), కొయ్య కొండ(టెరిజియం) వంటి శస్త్రచికిత్సలు చేయించాల్సి వస్తే వారికి ప్రభుత్వం ఉచితంగా చేస్తుందన్నారు. అధికారులు సమన్వయంతో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థల, ప్రయివేట్ ఆసుపత్రుల భాగస్వామ్యంతో విస్తృతంగా కంటి చూపు స్క్రీనింగ్ పరీక్షలు జరగాలని అన్నారు. గత ఆగస్టు నెల నుంచి మూడు నెలల పాటు ప్రభుత్వ పాఠశాల, ఎయిడెడ్ పాఠశాలల్లో జిల్లా అందత్వనివారణ సంస్థ, జిల్లా విద్యా శాఖ అధికారులు సంయుక్తంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి చూపు స్క్రీనింగ్ పరీక్షలు 260 పాఠశాలల్లో పూర్తి అయినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి జి.పదాలమ్మ కలెక్టర్ కు తెలిపారు. 52వేల 132 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 16వేల35 మంది విద్యార్థులకు కళ్ళ అద్దాలు అందజేయాల్సి ఉందని వివరించారు. విద్యార్థుల్లో రక్తహీనత సమస్య ఉన్న వారిని గుర్తించి ఆరోగ్య పర్యవేక్షణకు సులభంగా ఉండే విధంగా నమోదు కొరకు కార్డులను అందజేయాలన్నారు. ఐరన్ లోపం ఉన్నవారికి ఫోలిక్ మాత్రలను అందజేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా, వాగ్దేవి, డా, వినోద్, జిల్లాస్త్రీశిశుసంక్షేమ అధికారి ఎమ్.ఎన్.రాణి, జిల్లా అందత్వ నివారణ అధికారి డా,సుకుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా ప్రోగ్రాం అధికారి తనిఖీ

విశాలాంధ్ర-బలిజిపేట/బెలగాం : బలిజిపేట మండలం అరసాడ, బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహన్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. పిహెచ్సిలో రికార్డులు తనిఖీ చేసి జ్వరాలు, సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి ఏ మేరకు వస్తున్నారు, వారికి అందజేస్తున్న చికిత్స వివరాలపై సిబ్బందిని ఆరా తీసారు. అనారోగ్య లక్షణాలను గుర్తించిన వారికి మరియు దీర్ఘ కాలిక రోగుల ఆరోగ్యం మెరుగుపడే వరకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ అవసరం అని సూచించారు. ల్యాబ్ లో నిర్వహిస్తున్న నిర్ధారణ పరీక్షలు, వాటి నివేదికలు రికార్డులో పరిశీలించారు. వైద్య పరికరాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పర్యవేక్షకులు క్షేత్ర స్థాయిలో సందర్శించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఫార్మసీ గదిలో మందుల నిల్వలను తనిఖీ చేసారు. మందుల కాల పరిమితిని ఎప్పటికప్పుడు గమనించాలని ఫార్మశిస్టకు సూచించారు. కుక్కకాటు, పాముకాటు ఇంజక్షన్ల లభ్యతను పరిశీలించారు. పిహెచ్సిలో ప్రసవాల సంఖ్య మెరుగు పడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భిణీ ప్రసవ తేదీలకు సంబంధించిన ఈడిడి కేలండర్ ను పరిశీలించి కాన్పులు పూర్తైన వారి వివరాలు అక్కడ నమోదు చేయాలన్నారు. పిహెచ్సీ లోపల, బయట పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. బయోమెడికల్ వేస్ట్ నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ మిర్తివలస గ్రామంలో హెల్త్ & వెల్నెస్ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. త్రాగునీటి స్వచ్ఛత పరీక్షలు గ్రామంలో ప్రతీ వారం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. శశిధర్, డా. క్రాంతి కిరణ్మయి, డా. శివ గాయిత్రి సూపర్వైజర్లు జయగౌడ్, నారాయణరావు, నాని, చంద్రావతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 కేజీల గంజాయి పట్టివేత : ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో చాపరాయివలస గ్రామం వద్ద శుక్రవారం ఉదయం బ్యాగ్ లతో తరలిస్తున్న 10 కేజీల గంజాయిని పట్టుకొని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశామని పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఎస్సై తమ సిబ్బందితో కలసి చాపరాయివలస వెళ్తున్న క్రమంలో జాతీయ రహదారి 26 పై ఇద్దరు వ్యక్తులు చేతిలో బ్యాగులతో అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గుర్తించారు. వారిని పట్టుకొని బ్యాగులు తనిఖీ చేయగా ఐదు ప్యాకెట్లలో నింపిఉన్న 10కేజీల గంజాయి పట్టుబడింది.పట్టుబడిన నిందితులను విచారించగా ఉత్తర ప్రదేశ్ కి చెందిన సూరజ్ ఖాన్, మహారాష్ట్రకు చెందిన జితేంద్రరాజులు ఒడిషా రాష్ట్రం బాడువా లో నరేంద్రసింగ్ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్ మీదుగా మహారాష్ట్రకి తీసుకువెళ్తున్నట్లు తెలియజేశారు. ఒడిషాలో తక్కువ రేటుకు కొనుగోలు చేసి మహారాష్ట్ర లో ఎక్కువ ధరకు అమ్మే ఉద్దేశంతో గంజాయిని పట్టుకువెళ్తున్నట్లు తెలిపారని ఎస్సై వెల్లడించారు.ఈ విషయం పై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కి పంపించామన్నారు. గంజాయి అక్రమ రవాణాలో ఎవరెవరి ప్రమేయముందన్నదో కేసు దర్యాప్తు లో తెలుస్తుందన్నారు. గంజాయి సరఫరా చేసే వారి వివరాలతో పాటు వినియోగించే వారి వివరాలను తెలుసుకొనే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రజలు కూడా తమకు సహకరించాలని, ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు.

స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-హుకుంపేట : మండల కేంద్రలో అన్ని శాఖల అధికారులు, పంచాయితీ, సచివాలయం ఆశా సిబ్బందితో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముందుగా అన్ని దుకా ణాధా రులతో సమావేశం నిర్వహిం చి అవ గాహనా కలిపించారు. ముఖ్య అతిధి గా ఎంపీపీ కూడా రాజుబాబు పాల్గొన్ని ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత హి సేవా దృక్పధం అలవా ర్చు కోవాలని ఎంపీపీ అన్నారు.తడిపోడి చెత్తలు రోడ్డు మీద వెయ్యకుండా చెత్త బుట్టలు ఎవరికీ వారు తమ తమ దుకాణా లలో ఏర్పాటు చేసుకోవాలని షాపుల యాజమాన్యలకు ఆదేశించారు.ఎవరైనా రోడ్డు మీద తడిపోడి చెత్తలు వేసిన వారికీ చర్యలు తప్పవాని హెచ్చాంచారు. పంచాయితీ పరిదిలో నుంచి నొటిసూలు జారి చేసి దుకాణాల యాజమాన్యలకు జరిమానా వీధించడం జరుగుతుందన్నారు. అందరు పరిశుభ్రత పాటించాలాని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ణిమ, ఈవో పి ఆర్ డి ఎం. అప్పలరాజు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, స్థానిక పంచాయాతి కార్యదర్శి సాగర్, సచివాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.